# ఒక ఇంటి భాగోతం

- పి.ఎస్.నారాయణ

''అయితే నీ నిర్ణయం మారదన్నమాట!''

''ఈ విషయంలో నా ఉద్దేశ్యమేమిటో నేను చాలా స్పష్టంగా చెప్పాను. పదే పదే నన్ను రెచ్చగొట్టవద్దు ఆ ప్రశ్నవేసి. ముందు భోజనం కానివ్వండి.''

''అయితే నీకు భర్త అక్ఖర్లేదు.. కూతురు అక్ఖర్లేదు.. ఉద్యోగమే ప్రధానమన్న మాట!''

''నేనేం ఊర్వశినికాదు.. ఆపైన మా నాయిన కోటీశ్వరుడుకాదు.. అయినా నన్నే మీరు భార్యగా ఎందుకు ఎన్నుకున్నారో మొదటిరాత్రే చెప్పారు.''

''ఉద్యోగం ఒక కారణం అన్నానేగాని.. అదే కారణం అనలేదు!''

''పెద్ద వాళ్ళయితే పరమపదించారు అంటారు.. అన్నవాళ్ళయితే చచ్చారు అంటారు- తేడా ఏమున్నదీ!''

''పోలిక చాలా అసహ్యంగా వున్నది!''

''నామాటలే మీకు అసహ్యం.. ఇక పోలిక దెంత?''

''అయితే ఇంతకీ ఇప్పుడు నన్నేం చెయ్యమంటావ్.. సరేలే ముందిది చెప్పు.. పెరుగేస్తావా.. మజ్జిగ పులుసుతోటే లేచిపొమ్మంటావా?''

''మీరు ఏం చేసినా ఆనందమే.. అదుగో పెరుగు గిన్నె!''

''అంటే- ఆ చేసేదేదో నేనే చెయ్యాలిగాని నువ్వు మాత్రం మనస్సు మార్చుకోనంటావ్.. వరంగల్లు వెళ్ళాల్సిందేనంటావ్.. మొగుడూ మొద్దులు లేకుండా అక్కడ ఒంటరిగా పడివుండి ఉద్యోగం చేయక తప్పదంటావ్!''

''ఈ ప్రమోషన్ తీసుకొని వరంగల్లు వెళ్ళి జేరక పోతే ఇంకా అయిదేళ్ళదాకా దాని ఊసెత్తవద్దన్నాడు మా రీజనల్ మేనేజరు. నా పరిస్థితులలో మీరుంటే ఏం చేస్తారో ఆలోచించండి!''

''ఇవ్వాళ్ళ వరంగల్లు వెళ్ళి ఆ బ్యాంకులో ఆఫీసరుగా జేరితే రేపు ఏకంగా ఎండీనే అయిపోవచ్చునా నీ ఆశ!''

''ఏ వో.. ఎవరు చెప్పగలరు.. మా ఊళ్ళో మాకు పాలుపోసే గరిటయ్య నేను చూస్తుండగానే ఎమ్మెల్యే అయ్యాడు. ఆపైన సంవత్సరం తిరక్కుండా మినిస్టరయ్యాడు.. రేపొద్దున చీఫ్ మినిస్టరయినా మనం ఆశ్చర్యపోవాల్సిందేం లేదు. మీరు ఎలాగూ ఆఫీసరు కాలేరు. నేనన్నా అయితే- నా భార్య ఫలానా బ్యాంకులో ఆఫీసరని గర్వంగా చెప్పుకోవచ్చు గదా!''

''నేనంటే ఎగతాళిగా వున్నది గదూ.. అవునులే నీది బ్యాంకు ఉద్యోగం.. నాది స్టేటు గవర్నమెంటు ఉద్యోగం!''

''అదేనండీ స్వామీ నేనూ చెబుతున్నది. మీ ప్లేసులో నేనుండి, నా ప్లేసులో మీరుంటే ఏం చేసేవారని అడిగాను. ఇంతకీ బెడ్రూంలో దుప్పట్లు మార్చమని అన్నాను మార్చారా. పదిరోజులవుతోంది వేసి.. కుళ్ళు కంపు కొడుతున్నాయి!''

''ఇప్పుడే అన్నావుగదా.. నా ఉద్యోగమే కుళ్ళుకంపుదని!''

''హవ్వ! రంభలా వున్నావు అంటే.. వెనకటికె వతో.. ఇంద్రుడి సభలో డ్యాన్సులు చేసేదానిలా కనబడుతున్నానా అని చీపురుకట్ట తిరగేసిందట.. అలా వున్నది మీరు మాట్లాడటం. పోనీలెండిగాని- రేపు ప్రసూనది తిథుల ప్రకారం పుట్టినరోజు. రేపు చేద్దామంటారా.. తారీఖుల ప్రకారం అయితే వచ్చే ఆదివారం వస్తుంది. ఎలాగూ శెలవేగనుక వరంగల్లు నుంచి వస్తాను.. ఆరోజు చేద్దామంటారా?''

''నీ యిష్టమొచ్చినప్పుడు చేసుకో.. నీ ఇష్టమొచ్చినచోట చేసుకో.''

''అసలు ఈ గొడవంతా దేనికి. శుభ్రంగా మీరే వరంగల్లుకు ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటే హాయిగా వుంటుంది గదా!''

''మా దగ్గర సంవత్సరానికొకసారిగాని ట్రాన్స్‌ఫర్ల సంగతి మాట్లాడరు.''

''ఎవరి కాళ్ళయినా పట్టుకుచూడండి!''

''నేనేం వసుదేవుడిని కాదు.. అయితే నువ్వు రేపు ఇక్కడ రిలీవ్ అవ్వడం ఖాయం అంటావ్!''

''తప్పదుగదామరి. ఉన్నది ఇంట్లో ముగ్గురమే అయినా చేసే గాడిద చాకిరి అంతా పెళ్ళాం అనబడే నాదేగధా.. మీకేం మొగమహారాజులు.. టింగురంగా మంటూ భోజనం కాగానే గుప్పెడు వక్కపొడి నోట్లో కుమ్మరించుకొని.. క్యాన్సరు వస్తుందిరా దేవుడా అని నెత్తీనోరూ కొట్టుకుంటున్నా గుప్పుగుప్పుమంటూ సిగరెట్లు తగలేస్తూ వాకిట్లో వాలు కుర్చీలో జారగిలపడతారు.. ఇక ఆపిల్లది సరేసరి.. అదెక్కడ పెట్టావ్.. ఇదెక్కడ పెట్టావ్ అంటూ పొద్దున లేచిన దగ్గరనుంచీ ఇంట్లోవున్నంతసేపూ గజ్జల గుర్రంలా ఎగరటమేపని!''

''ఎమ్సెట్‌కు ప్రిపేరు అవుతున్నదిగదే.. దానికి టైం వుండి చావడంలేదేమో వెతుక్కోవటానికి.. పరాయిదేం కాదుగదా శత్రువులా మాట్లాడతావ్.. సొంత కూతురు! అవునూ- ఇంతకీ నువ్వు ఆ వరంగల్లు ఏడిస్తే దాని సంగతేమిటట మరి.''

''ఏం.. గుప్పెడు బియ్యం వండి తగలెయ్యలేరా- దానికీ మీకూ కలిపి. మళ్ళీ మాటకు ముందు మా నలుడి వంటల ముందు మీ ఆడవాళ్ళ వంటలు బలాదూరు అంటారు. స్పాంజ్ ముక్కలు నాలుగు తెచ్చి పడెయ్యవయ్యా మొగుడాఅంటే.. ఇదుగో రేపు.. అదుగో రేపు అంటూ నెలరోజులబట్టీ కాలం గడిపేస్తున్నారు. ఈ డైనింగ్ టేబుల్ తుడిచి చావాలీ అంటే పాత గుడ్డముక్కలు వెతుక్కురావాలి!''

''అయ్యయ్యో! ఆ స్కూటర్ డిక్కీలో వున్నయ్యే.. కొని మూడురోజులయింది.''

''అదండీ మావారి జ్ఞాపకశక్తి. కాస్త పొరబాటున ఏరోజన్నా పప్పులో ఉప్పేయకపోతే చాలు.. తిట్టిన తిట్టు తిట్టకుండా మా పుట్టింటి వైపు మూడు తరాలనూ తరిగి వదిలిపెడతారు!''

''నువ్వు మాత్రం తక్కువ తిన్నావా తల్లీ.. మా అమ్మ ఈ ఇంట్లో నుంచి ఎందుకు పారిపోయిందో వీధి వీధంతటికీ తెలిసిందే గదా!''

''నావలనేనా?''

''మరి నావలనా?''

''ఎవరన్నారామాట.. నా ముందు నిలబడి అనమ

నండి.''

''షొద్దుబోయింది పడుకొని నిద్దర్లు పోతుంటారు గాని.. రేప్పొద్దున్నే పిలుస్తాలే!''

''అబ్బ సంబడం! నలుగురు కొడుకులున్నారుగా.. చేతిలో డబ్బులు గలగల మంటుండయి.. కూర్చున్న చోట కూర్చోకుండా ఏదో వంకతో బొంగరంలా తిరగడమే ఆమెపని!''

''ఒక్కరోజు.. ఒక్కరోజంటే ఒక్కరోజు.. ఆమెను కూర్చోబెట్టి వంట చేసిపెట్టావా?''

''నేను స్టౌ దగ్గర నిలుచోవడం ఆలశ్యం ఆమె మొఖం నిప్పులో వేసిన ఉప్పులా చిటపట లాడుతునే వుంటుంది మరి.. ఇక నేనేం చేసి చచ్చేది.''

''ఆవిడ వంటింట్లో వున్నంతసేపూ నీ కొంపేదో గుండం చేసినట్లే మాట్లాడతావు గదా. అదుగో అంత మానె పోశావ్.. ఇదుగో ఈ గిన్నె ఇక్కడ బోర్లించావ్.. మీరు నాలుగు రోజులు లేకపోతే వంటిల్లు ఎంత శుభ్రంగా వుంటుందో- అంటూ ఒకటే ఏడుపు.''

''ఛ! నా బ్రతుకూ ఒక బ్రతుకే... నేను ఛస్తే పీడాపోతుంది. నేనన్నా, నా ఉద్యోగమన్నా కళ్ళల్లో నిప్పులు పోసుకుంటారు. ఆమెకు ఆ పెద్దకోడలంటేనే ఇష్టం. ఏం మందు పెట్టిందో ఏమో!''

''ఎవ్వరూ ఏ మందూ పెట్టలేదుగాని.. మీకున్న శాపమే అది.. ఎవరి చరిత్ర చూసినా ఏ మున్నది గర్వకారణం.. ఏ అత్తాకోడలికి పడి చచ్చింది గనుక.. ఎడ్డెమంటే తెడ్డెమేగా!''

''మా అమ్మ మా వదిన్ను కన్నకూతురిలా చూసుకుంటుంది!''

''మా అమ్మ అయితే- నువ్వు ఈ ఇంట్లో కాలుపెట్టక ముందు- మిగతా ముగ్గురు కోడళ్ళనూ కన్న కూతుళ్ళకంటే గూడా ఎక్కువగా చూచుకున్నది.''

''అయితే నేనే పెట్టానంటారా తంపడం.''

''ఆ ఎందుకులే ఆ కథంతా.
నోరు జారితే కాలు జారినదా
నికంటే కూడా కష్టం.
పోనీయ్‌గాని ఓపని చేయగూడదటోయ్ మనం రోజూ వరంగల్లుకు అప్ అండ్ డౌన్ చేస్తే!''

''అయ్యగారికోరిక అర్థమవుతూనే వున్నదిగాని.. పెళ్ళాం పక్కన లేందే నిద్రపట్టదు మళ్ళా. పదండి.. పదవుతుంది. ఆపిల్ల ఇంకా చదువుతున్నదేమో చూచి దాని ముఖాన ఇంత టీ పోసి వస్తాను. ఆ దుప్పట్లు కంపుకొడితే కొట్టినయిగాని, దులిపన్నా వేయండి.''


''అవునూ- అదిసరేగాని- పిల్లతో కష్టంగాదే నేనుండటం ఇక్కడ?''

''మీ అమ్మను పిలిపించుకోండి!''

''ఆమె ఛస్తేరాదు మన కొంపకు!''

''ఏం.. నేనుండనుగా ఇక్కడ.. ఏడుస్తాననుకునేటందుకు.''

''నలుగురూ దెప్పిపొడవరూ. కోడలుంటే నేనీ ఇంట్లో కాలుపెట్టను అంటు వెళ్ళింది కాస్తా ఆమె అటు వెళ్ళగానే ఈమె ఇట్లా దిగబడిందీ- అని!''




''అన్నీ మీరే అంటే ఎలా.. పోనీయ్ నేనే వెళ్ళి చెంపలు వాయించుకొని.. కాళ్ళు పట్టుకు బ్రతిమలాడి తీసుకువచ్చేదా?''

''బలిపశువుకు ముందుగా పూజ చేసినట్లా!''

''మీది నోరేనా?''

''మరి లేకపోతే ఏవిటి.. మీరు నాకేం చేశారు.. నా

## అతిపెద్ద దోసకాయ

26 కిలోలు తూగే రాకాసి దోస పండు దక్షిణ బ్రెజిల్‌లో పండించ బడింది. ఇప్పటిదాకా కాసిన దోసకాయల్లో ఇదే అతి పెద్దది. అదే తోటలో 15 కిలోల బంగాళా దుంప కూడా పెరిగింది.


## అతి భయంకరమైన జంతువు

చిన్న చుంచులాంటి జంతువు 'ష్రూ' ప్రపంచంలో ఎంతో భయంకరమైన జంతువు. రెండు అంగుళాల పొడవు మాత్రమేవుండే ఈ జంతువు కాటు తాచుపాము అంతటిది. తన బరువుకు రెట్టింపుబరువైన ఆహారం తింటుంది. తనకంటే మూడురెట్లు పెద్ద జంతువులను తొకతో జాడిస్తుంది. దీని నోటిలో ఊరే లాలాజలం ఎలుకలను మూడే నిమిషాల్లో చంపగలిగే విషపూరితం!

## మూడవ శతాబ్దంలోనే ద్రవ్య వాడకం

భారతదేశంలో మూడవ శతాబ్దంలోనే ద్రవ్యం వాడకంలోకి వచ్చింది. మొట్టమొదట వెండి లోహంతో తయారైన నాణేలు భారతదేశమంతటా 13వ శతాబ్దంలో వాడుకలో వుండేవి. దేశంలో రూపొందించిన నాణేలకు రంధ్రాలు వేసేవారు. ఆ తరువాత క్రమపద్ధతిలో బంగారు నాణేలు కుషానుల కాలంలో వచ్చాయి. కుషానులు అనేక రాగి నాణేలను కూడా ముద్రించేవారు. భారతదేశంలో అనేక సంవత్సరాల వరకూ వ్యాపారం రాగి నాణేలతోనే సాగేది. బ్యాంకుల్లో సొమ్ము ఆదా చేసుకోవడం, బీమా పద్ధతి 17వ శతాబ్దంలో ప్రారంభమైంది. వ్యాపారం అంతా పాశ్చాత్య ఆర్థిక విధానం మీదే ఆధారపడి వుండేది.

-స్వాతి




పిల్లనేం చేశారు.. చేస్తే మీ కొడుక్కేమన్నా చేసుకున్నారేమో అంటూ సాగతీసి మరీ చావగొడితివిగదా ఉన్న నాలుగు రోజులూ. ఇప్పుడు అవసరం వచ్చింది గదా అని కాళ్ళు పట్టుకుంటానంటావా.. ఏం అవకాశవాదివే!''

''నా ఖర్మ.. నేను ఎవరికి ఎంత చేసినా, ఎంత పెట్టినా ఇంతే. నాకు మొఖమెచ్చు మాటలు రాకనేగా నలుగురితో మాటలు పడుతున్నది. అనండి.. అనండి.. పడ్డవాళ్ళెప్పుడూ చెడ్డవాళ్ళు కాదని.. పదండి స్వామీ పది దాటుతున్నది. శేషతల్పం మీద శయనిద్దురుగాని.. రోజా ఏడ్చే భాగోతం కూడా అయిపోతే పడుకొని చావచ్చు.. మళ్ళీ పొద్దున్నే లేవాలా.. రెండ్రోజులకూ నాలుగు చీరెలు సర్దుకుపోతే మళ్ళా శనివారం సాయంత్రందాకా మనస్సుకు హాయిగా వుంటుంది.''

''ఇంతకీ నీ నిర్ణయాన్ని మార్చుకోనంటావ్!''

''నేనడిగిన దానికి సమాధానం చెప్పకుండా.. నీ నిర్ణయం మార్చుకోవా.. మార్చుకోవా అంటూ అరిగిన గ్రామ్‌ఫోను రికార్డులా ఏవిటా వెధవ నస!''

''ఏవిటి నువ్వడిగింది!''

''నా ప్లేసులో మీరుంటే ఏం చేసేవారు అన్నాను!''

''–అంటే నాకు బ్యాంకులో ఆఫీసరుగా ప్రామోషన్ వస్తే.. నువ్వు స్టేటు గవర్నమెంటులో ఉద్యోగం చేస్తుంటే ఏం చేసేవాడిననేనా!''

''అక్షరాలా!''

''స్టేటు గవర్నమెంటులో ఏకంగా అయిదేళ్ళు జీతం నష్టంమీద శెలవు పెట్టవచ్చుగదా.. నీచేత పెట్టించేవాడిని!''

''అదే ఇప్పుడు మీరు చేస్తే సరిపోతుందిగదా– ఏ గొడవా వుండదు!''

''ఇదుగో పళ్ళికిలించావంటే రాలగొడతాను.. నేను ఐదేళ్ళు శెలవుపెట్టి నీకు వంటచేసిపెడుతూ ఆఫీసుకు క్యారియర్ పట్టుకు రావాలా రోజూ!''

''అయిదేళ్ళు అఖ్ఖర్లేదులెండి.. మళ్ళా నార్త్‌లో కంపల్సరీగా మూడేళ్ళు చేయాలిట. అప్పుడు సగం.. ఇప్పుడు సగం!''

''తలుపేయ్ ముందు.. మరోమాట మాట్లాడావంటే డొక్క చీరేస్తాను. మొగుడంటే ఎగతాళిగా వున్నదా!''

''ఎగతాళేమిటి! మనిద్దరం ఒకచోటే వుండాలనే కోరిక గుండెల్లో నుంచి ఎగతన్నుకొస్తుంటేను!''

''అంత బలంగా కోరుకుంటున్నదానివి ప్రామోషన్ వదులుకోవచ్చుగదా!''

''కావాలంటే విడాకులయినా ఇస్తానుగాని ప్రామోషన్ మాత్రం వదులుకోను.. మీరేం చేసినాసరే!''

''పరమ మొండి.. నిన్ను పుట్టించిన ఆ బ్రహ్మాత రంగూడా కాదే నిన్ను మార్చటం.''

''నన్ను పుట్టించిన ఆ బ్రహ్మ ఇంకెక్కడున్నాడు! మా అమ్మ ఆయనగారి ఫొటోకి దండవేసి రోజూ అగరొత్తి వెలిగించడం మొదలుపెట్టి ఆరేళ్ళయింది!''

• • •

''వుసేయ్ ప్రసూనా! నేనివ్వాళ్ళ వరంగల్లు వెళ్ళిపోతున్నాను. తెలుసుగదా నీకు. తెల్లవార్లూ ఆలోచించి ఓ నిర్ణయానికి వచ్చాం ఇద్దరం– నీకా చదువుతో సరిపోతుంది రోజంతా.. మీనాన్న ఆఫీసుకు వెళ్ళేలోగా ఎటూ వంట చేయలేరు.. అందుకే నిన్ను హాస్టల్లో పడేసి ఆయన హోటల్లో భోజనం చేస్తారు. నేనూ, నువ్వు ప్రతి శనివారం సాయంత్రంపూట వద్దాం. మళ్ళా సోమవారం పొద్దున్నే వెళ్ళవచ్చు. ఏమంటావ్''

''నేను ఎమ్‌సెట్ రాయనమ్మా!''

''మధ్యలో అదేం రోగం.''

''.. అది రాయడం.. పాసవ్వడం.. చదవటం.. తరువాత ఉద్యోగంలో జేరడం.. ఆపైన మీ ఇద్దరిలాగా నేనూ మా ఆయనా కొట్టుకు చావడం.. నాకిష్టం లేదమ్మా ఇదంతా.''

''....''

''నేను ఇక్కడే వుండి నాన్నకు అన్నం వండిపెడతాను. ఎట్లాగో ఇంటర్మీడియట్‌లో జేరానుకాబట్టి దాన్ని పూర్తి చేస్తాను... తరువాత ప్రైవేటుగానో.. పబ్లిక్‌గానో గ్రాడ్యుయేషన్ చేసి.. పెళ్ళి చేసుకొని మొగుడికి వంటచేసి పెట్టుకుంటూ బ్రతుకుతాను. అంతగా డబ్బులు చాలకపోతే– వీధికో కాలేజీ వున్నది.. ఎక్కడో అక్కడ పాఠాలు చెప్పుకుంటూ.. ఆయన ఊరు మారినప్పుడల్లా కాలేజి మారుతూ హాయిగా ఆయనతోటే కలిసి వుంటాను.''

''మీనాన్న నూరిపోశాడా ఇదంతా!''

''మధ్యలో ఆయన్నెందుకు లాగుతావ్.. ఇది నా స్వంత నిర్ణయం.''

''ఇదిగో వినండి మహాశయా! మీ ఇంటి మహాలక్ష్మి భాగోతం.. అమ్మో అమ్మో.. ఆ ఆనందమేమిటి.. ఆ చప్పట్లు ఏమిటి.. ఏవిటి ఇది మీ ఇద్దరూ కలసి ఆడుతున్న నాటకమా! రేపు ఏ ఉద్యోగమూ లేకపోతే ఎవరూ దీన్ని మెళ్ళో మూడుముళ్ళూ వేయడు అని దాని బుర్రకెక్కించండి!''

''అమ్మా! ఎవడూ పెళ్ళి చేసుకోకపోతే ఇట్లాగే వుండిపోతానుగాని.. పెళ్ళయిం తరువాత నా పిల్లలు హాస్టళ్ళలో పడివుండే స్థితి మాత్రం రానీయను!''

''నాని ముచ్చుదానివే! అంతా నాయిన పోలికే!''

★

# అనుభవించరా... జీవితం!

**– దోరవేటి**

అనుకోకుండా ఒకరోజు జనగాం నుండి బాలనర్సయ్య ఫోన్ అందుకున్నాను. అతడు మాకు బాగా జూనియర్. పెళ్లి చేసుకోబోతున్నాట్ట. తప్పక రమ్మని రిక్వెస్ట్ చేసాడు. మాటల్లో కాళిదాసు గుర్తొచ్చాడు. వివరాలడిగితే పొడిపొడిగా సమాధానం చెప్పాడు. హకీంపేటలోనే అతనుంటున్నాడన్న సంగతి మాత్రం నిర్ధారణగా చెప్పాడు. తనకీ ఆహ్వానం పంపానని, వచ్చే విషయం అనుమానమనీ అన్నాడు.

పెళ్లి సోమవారం ఉదయం పదకొండింటికి. ముందు రోజు ఓ సండే కలసి వస్తుండడంతో హకీంపేటకు వెళ్లి కాళిదాసును కలసి (సర్‌ప్రైజ్ చేసి) సరదాగా ఆ సాయంత్రందాకా గడిపేసి మరుసట్రోజు ఉదయమే జనగాం వెళ్లి పెళ్లి అటెండ్ చేసి సాయంత్రానికి తిరిగి హైదరాబాద్ వచ్చేయాలని అనుకున్నాం. కాళిదాసు గురించి బాలనర్సయ్యకు తెలిసింది కొంచమే. ఇక్కడున్న కొలీగ్స్, మిత్రులూ అయిన శ్రీధర్, అనంత్, చైతన్యలకు అస్సలు తెలీదు. కానీ కాళిదాసు అందాన్ని, ఆర్ట్‌ని నేను కొంచెం ఎక్కువచేసి చెప్పడంతో అందరం కలసి వెళ్లేందుకు నిర్ణయం జరిగింది. కాళిదాసు గురించి చెప్పిన సంగతుల్లో అమ్మాయిలతో అతనికుండే ఎఫైర్స్ మావాళ్ళని బాగా ఆకర్షించాయి. పనిలో పనిగా పల్లెటూళ్ళో స్వచ్ఛంగా దొరికే రుచులూ చూసుకోవచ్చునని కొంత ఆశ పెట్టాన్నేను. అదీ వాళ్ళ సమాయత్తానికి అసలు కారణం.

కాళిదాసును తలచుకోగానే పన్నెండేళ్ళనాటి మా తొలి పరిచయం గుర్తొచ్చింది. అప్పటికింకా బ్యాంకింగ్ ఎగ్జామ్స్‌తో పడుతూ లేస్తున్న ప్రస్థానం ఓ కొలిక్కి రాలేదు. ఆర్టిస్ట్ బెనహర్ ఆహ్వానం మేరకు యూనియాడ్స్‌లో పని చేసేందుకు వరంగల్ వెళ్లాను.

అక్కడో కుర్రాడి చేతులు బస్సు బాడీమీద కంప్యూటర్ స్పీడుతో కదుల్తూ రంగులద్దుతున్నాయి. నేను చూస్తుండగానే చెక్కు చెదరని ఏకాగ్రతతో ఆ బొమ్మ అద్భుతంగా పూర్తి చేసాడతను.

''ఏంటలా చూస్తున్నావ్? వీడు కాళీ! ఏ పని అప్పగించినా క్షణాల్లో అద్భుతంగా చేస్తాడు'' అంటూ కాళిదాసుని పరిచయం చేసాడు బెనహర్.

అప్పుడిటు తిరిగాడు కాళిదాసు. చూడగానే ఆకట్టుకునే ఆరడుగుల విగ్రహం. హెర్క్యులస్‌ని తలపించే కండరాలని నెట్టెడ్ బనియన్ దాచలేకపోతోంది. తీర్చిదిద్దినట్టున్న ముక్కు, విశాలమైన నుదురు, చురుకైన కళ్ళు, చుబుకం మధ్యలో నొక్కు, నుదురుతో ఆడుకుంటున్న జుట్టు, నూనూగు మీసాల కట్టు, మగాళ్లని సైతం ముగ్ధుల్ని చేసి ఆపై అసూయకు లోనుచేసే అందం కాళిదాసుది. తొలి పరిచయంలోనే అతనిపట్ల అభిమానం ఏర్పడింది. అతనికీ నాపట్ల గౌరవం ఏర్పడిపోయింది. వయసులో నేను సీనియర్నైనా వర్క్‌లో అతనే సీనియర్. ఇద్దరమూ ఒకే గదిలో ఉన్నాం మట్టివాడలో దాదాపు రెండేళ్ళు. అతి ప్రయాసతో హైదరా

